సీరియల్ కథ

# రాబందులు X

రచన:
శ్రీ. ఎన్. లక్ష్మీనారాయణ.

ప్రొద్దు మునిగి అప్పటికే చాల ప్రొద్దుపోయింది: వీధి దీపాలు వెలుగుతున్నా, వాటి కాంతిమటుకు చైతన్యరహితంగా ఉన్నట్టు అతి క్షీణంగా అగుపిస్తోంది. రోడ్డుమీద జనసంచారం పల్చబడ్డా, జీవుల సందడి మాత్రం పూర్తిగ తగ్గిపోలేదు. మధ్య మధ్య రణగుణ ధ్వనులతో కార్లు, జీపులు తరచుగ అగుపిస్తూ చిరు చీకట్లను చీల్చుకెడుతున్నాయి.

తిరిగి తిరిగి అలసిపోవటంతో నాకు ఎక్కడలేని ఆకలి ఏర్పడింది. ఇంట్లో శ్రీమతి రాత్రికి ప్రత్యేకంగా ఏ ఏ పదార్థాలు తయారుచేసియుంటుందోనని లొట్టలు వేసుకుంటూ, రోడ్డుమీద వడివడిగా నడవటం ప్రారంభించాను ఇంటివైపు. మలుపుతిరిగి రెండడుగులు వేశానో, లేదో 'అబ్బ! ఆ! దాహం' అన్న మూలుగులు వినిపించాయి. ప్రక్కకు తిరిగి చూశాను; ఎవరో ఒక స్త్రీ రోడ్డుకు ప్రక్కగా ఉన్న వేపచెట్టుక్రింద కళ్ళు మూసి నీరసంగా పలవరిస్తోంది. దగ్గరకెళ్ళి చూశాను. ఆమె పదేపదే పెదిమలు కదిలిస్తూ దాహంకోసం అలమటిస్తోంది. వర్షంవచ్చేముందు ఆకాశం హఠాత్తుగ మబ్బులతో నిండిపోయేలా, ఆమె పరిస్థితిని అవలోకించగానే నా హృదయం సానుభూతితో నిండిపోయింది. ఆమె భుజాలను రెండు చేతుల్తో పట్టుకొని, అస్పష్టంగా అగుపిస్తున్న ఆమె ముఖాన్ని తేరిపార జూశాను.

'ఎవరమ్మా నీవు?' అడిగాను నెమ్మదిగా.

ఆమె నావైపు సరిగా చూడలేదు; 'దాహం' అని మాత్రం మరోమారు సన్నగా గొణిగింది. వెంటనే దగ్గర్లోనున్న పైపునుండి కొంత నీరు తెచ్చి ఎండిపోయిన ఆమె గొంతును తడిపాను. కొంతసేపటికల్లా, నిద్రనుండి మేల్కొన్నట్టుగ కళ్ళు తెరచి ఆమె నా ముఖం చూడటానికి ప్రయత్నించింది కానీ ఆమెకు నా ముఖం చూపలేకపోయాను. ఎందుకో అది నా అంతరంగానికే అర్థం కాలేదు. కానీ ఆమె ముఖం చూచినప్పటినుండీ నా హృదయంలో ఆమెపట్ల ఒకవిధమైన జాలి, అంతఃకరణలు పొడసూపాయి;

ఆమెవంక సూటిగ చూడకుండానే 'ఎవరమ్మా నీవు? ఎక్కడికెళ్ళాలి?' అని ప్రశ్నించాను.

'ఒక నిర్భాగ్యురాలిని. అనాథను. జీవితంలో 'నా' అన్న నా వారందరికీ దూరమై ఎడారి పువ్వులాంటి జీవితాన్ని గడపి చివరకు రాలిపోయేస్థితికివచ్చిన ఒక నికృష్ట జీవిని. నా బ్రతుకంతా అంధకారమయమైంది. ఎక్కడనుండి వచ్చానో, ఎక్కడికెడతానో నాకే తెలియదు. అద్యంతాల పొలిమేరలు కానని నా జీవితమార్గం నన్ను ఎక్కడికి తీసికెడుతుందో అదే నా గమ్యం. అక్కడికే నా ప్రయాణం. అధోగతిపాలైన నా జీవితంలో నాకు ఇక ఏ ఆశ లేదు. మృత్యువు, ఆ మృత్యువును కౌగిలించుకోవాలనుంది.' అని అంది.

'అంత నిరాశ పనికిరాదమ్మా. ఏ పరిస్థితులవల్ల నీ జీవితం ఇటువంటి స్థితికి దిగజారిందో తెలుసుకోవచ్చామ్మా! బాధగా అడిగాను. ఈప్రశ్న వేసేటప్పుడు నా గొంతు ఎందుకో బొంగురుబోయింది. ఈ ప్రశ్నతో ఆమె ఒక్కమారుగ ఏడుపు లంకించుకొని భోరున విలపించింది. బహుశా హృదయంలోని ఆవేదన ఉప్పెనలా పొంగి ప్రవహిస్తోందేమోనన్నట్టు, ఆమె కళ్ళనుండి నీటి బిందువులు బొటబొటమని బయటికి ప్రవహించాయి.

'ఏడవకమ్మా! ప్రపంచంలో కష్టాలు, బాధలు అనుభవించని వ్యక్తులు చాల అరుదుగ ఉంటారు. అసలు మానవ జీవితమే ఒక ముళ్ళబాట. మనం వేయికళ్ళు పెట్టుకొని ఎంతో జాగ్రత్తగా నడుస్తున్నప్పటికీ అక్కడక్కడ మనం వాటిని త్రొక్కుతూ సహజంగా కొన్ని కొన్ని ఇక్కట్లకు గురికావల్సొస్తుంది' అని అన్నాను ఆమెను ఓదారుస్తూ.

'నా బ్రతుకు నాశనమైందని నేను బాధపడటంలేదు. నేను ఈనాడు పథవిహీన నయ్యానని తపనచెందటం లేదు. నేను చరిత్ర హీనురాలనయ్యానని ఖేదపడటం లేదు. కానీ జీవితంలో నేను తప్పటడుగులు వెయ్యటానికి దోహదం కల్పించి నన్ను ద్రోహంచేసిన ఈ సమాజంమీద నాకు అసహ్యం కలిగింది. అందులోనూ ఆడదాన్ని చూస్తే ఆటవస్తువులా భ్రమించి, ఆమె జీవితంతో సరసాలాడాలని ఆశించే పురుషజాతిమీద నాకు ఎక్కడలేని జుగుప్స ఏర్పడింది. ఇల్లా అంటున్నానని మీరు అన్యథా భావించకండి.'

'ఈ మాటలు విన్న నాకు ముచ్చెమటలు పోసాయి. ఆమె ఆరోపణల్లో యదార్థమే లేకపోతే ఆమె జీవితం ఇంత హీనస్థితికి ఎందుకు దిగజారిపోయేది అని అనిపించింది నాకా క్షణంలో. 'లేదమ్మా! నేనేమీ అనుకోను చెప్పు. ఆవేదనాభరితమైన జీవితానికి సంబంధించిన నీ అంతరంగిక కదనం వినిపించు' అని అడిగాను జీరవోయిన కంఠంతో—ఒకవంక లోకంలో ఆమెకు జరిగిన అన్యాయానికి పరితపిస్తూ, మరోవంక ఆమె జీవిత

చరిత్రను తెలుసుకోవాలనే ఉబలాటాన్ని లోలోన అణగద్రొక్కుకుంటూ.

ఆమె ఏడ్వటం కాస్త తగ్గించినా, దుఃఖాన్ని మాత్రం పూర్తిగ దిగమ్రింగలేదు. 'నేనొక సాంప్రదాయ కుటుంబంలో జన్మించాను' ఆమె చెప్పటం ప్రారంభించింది—

* * *

'నేను పుట్టగానే మా అమ్మ చనిపోయింది. ప్లీడరీ వృత్తిలో రెండు చేతులా ఆర్జించే మా నాన్నగారు అన్ని ఆశలూ నామీదే పెట్టుకొని, నన్ను ఎంతో గారాభంగా పెంచారు. నా పదునారవ ఏట ఇంటర్మీడియేట్ కోసమని నేను మా స్వగ్రామం విజయవాడలోనే ఓ కళాశాలలో అడుగెట్టాను. అప్పట్లో నాకో బావగారుండేవారు. అతను తరచు మా ఇంటికి రావటం, నాతో కులాసాగా కబుర్లుచెప్పుకుపోవటం, మేమెంతో సన్నిహితంగా ప్రవర్తించటం జరుగుతూండేది. ఒకమారు ఏదో పనిమీద మా బావ వచ్చాడు. ఆరోజు మధ్యాహ్నం మేడమీద కూచుని మేమిద్దరం సరదాగా మాటల్లోపడిపొయ్యాము. మా పకపకలు, నవ్వులు విన్న మా నాన్నగారు క్రిందినుండి నాకోసం కేకేశారు. నేను క్రిందికిదిగి రాగానే 'చూడు, హేమా! నీవు ఎప్పటికి మల్లే బావతో సరదాగా నవ్వుకుంటూ మాటాడటానికి నీవు ఇంకా చిన్నదానివి కావు. ఇప్పుడు నీవు పెద్దదానివయ్యావు. ఎల్లాంటివారైనా వయసునుబట్టి ప్రవర్తించటం నేర్చుకోవాలి. అది వారి వారి బాధ్యతకూడాను. ఎంతటి బావగారైనా సుధాకర్‌తో నీవు అల్లా మాటల్లోబడి ప్రపంచాన్ని మరచిపోటం భావ్యంకాదు. మీ నవ్వులు, కబుర్లు వింటే లోకం ఏమనుకుంటుందో ఎన్నడైనా ఆలోచించావామ్మా?' అని గట్టిగా మందలించాడు. ఏనాడూ నన్నుగూర్చి పల్లెత్తు మాటాడని మా నాన్నగారి కంఠంలోని ఆనాటి ఆక్రోశాన్ని అర్థంచేసికున్నాను. తెల్లటివన్నీ పాలని నమ్మే అమాయకత్వంలో అర్థం పర్థం లేకుండా అల్లా పరాయివాడితో కలసి నవ్వులాటలు సాగించటం తప్పనీ, అవి వంశప్రతిష్ఠకు దెబ్బగా పరిణమిస్తాయని తెలుసుకొని క్రమంగా మా బావతో మాటాడటం తగ్గించాను. అప్పటినుండి సుధాకర్ కూడ మా ఇంటికి రావటం పూర్తిగ తగ్గించాడు.

నేను రోజూ కళాశాల ఆవరణలో అడుగెట్టేసరికి 'మిస్ విజయవాడ' అనో 'కాలేజి బ్యూటీ' అనో విద్యార్థులనుండి ప్రశంసలు వినవచ్చేవి. పూర్వం విదూషకుల హాస్య వచనాలకు ఉబ్బి తబ్బిబ్బైన రాజులు, రారాజుల్లా, విద్యార్థులు నా అందాన్ని అభివర్ణించినపుడు ఆనందంతో మైమరచిపోయేదాన్ని. వారి వచనాల్లో దాగిన సత్యంలోని యదార్థాన్ని పరిశీలించటానికా అన్నట్టు, గంటల తరబడి ఇంట్లో నిలువుటద్దం ముందు కూచుని వివిధ భంగిమల్లో నా అందాన్ని చూచుకొనేదాన్ని. క్లాసులో ఇద్దరు ముగ్గురు లెక్చరర్లుకూడ, 'పెళ్ళిచూపుల కెళ్ళి పెళ్ళికూతురిని తదేకంగా చూడటంలో మునిగిపోయే వరుల్లా' ఒక్కొక్కమారు నావైపు తదేకంగా చూచేవారు. చాలమంది విద్యార్థులు నా అందానికి గులాములై సలాము చేసేవారు. నా కడగంటి చూపు

(తరువాయి 26వ పేజీలో)

(16వ పేజీ తరువాయి)

ప్రస్తుతము లా (Law) మాత్రమే నిర్వహింపబడుచున్నది.

మకరీర్ యూనివర్శిటీలో, ఆర్ట్సు, సైన్సు; మెడిసన్, అగ్రికల్చర్; వెటర్నరీస్టడీస్; ఫైను ఆర్ట్సు, సోషల్ సైన్సు తరగతులు నిర్వహింపబడుతున్నాయి. రాయల్ కాలేజిలో ఆర్ట్సు లెక్చర్; ఆర్ట్సు; కామర్సు; డొమెస్టిక్ సైన్సు; ఇంజనీరింగ్; ఎప్లైడ్ ఆర్ట్సు, సర్వేయింగులలో కోర్సులు నిర్వహింపబడుతున్నాయి. వీటిలో రెండుసంవత్సరముల డిప్లమా తరగతులు, ఒక్కొక్కసంవత్సరము పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులును నిర్వహిస్తున్నారు.

ఉగండా ప్రభుత్వం:–ఉగండాకు ఒక శాసనసభ ఉంది. అందులో 82 మంది మామూలుగాను, 9 మంది ప్రత్యేకంగాను ఎన్నుకోబడిన ప్రతినిధులుంటారు. ఎన్నికలు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని జరుగుతుంటాయి. సభాధ్యక్షుడు (స్పీకర్) కార్యకలాపాలను నిర్వహిస్తాడు.

ఉగండా స్వాతంత్ర్యాన్ని పొందడములో, బ్రిటిష్ పరిపాలనలో నుండి, స్వరాజ్యాన్ని సాధించుకొన్న రాజ్యాలలో మరొకటి జమచేయబడింది.

(18వ పేజీ తరువాయి)

కోసం ఎక్కడబడితే అక్కడ పడిగాపులు గాచేవారు. ఇద్దరు ముగ్గురు శ్రీమంతుల అబ్బాయిలు 'మకరందాస్వాదనకోసం ప్రసూనాల చుట్టూ తిరిగే భ్రమర మూకలా', నన్ను ఆశించి అహర్నిశలూ నా ఇంటి చుట్టూ తిరిగేవారు. ఇల్లా కొన్నాళ్ళు గడచిపొయ్యాయి.

* * *

ఒకరోజు ఉదయం నేను కాలేజికెళ్ళి మధ్యాహ్నం భోజనానికని ఇంటికి వచ్చేసరికి నాన్నగారు రక్తం పోటుతో మంచంమీద ఒరిగి డాక్టరుగారి పరీక్షకు తలొగ్గారు. నా గుండె గుభేలుమంది. నేను తిన్నగా వెళ్ళి నాన్నగారిని పలుకరించబోయాను. 'జైల్లోపడ్డ వ్యక్తిని చూట్టానికి వచ్చే అతని బంధువర్గాన్ని జైలు అధికారులు అటకాయించి, అడ్డగించేట్టు' డాక్టరుగారు నన్ను మా నాన్నగారివద్దకెళ్ళనివ్వలేదు. ఏమంటే మా నాన్నగారికి బాగా విశ్రాంతికావాలని చెప్పారు. కొంతసేపటికి అంతా వెళ్ళిపొయ్యారు. కానీ ఒక యువకుడు మాత్రం అక్కడే ఉండి మా నాన్నకు సపర్యలు చేయటంలో నాతో సహకరించి ఎంతో శ్రమించాడు. అతని పేరు జగన్నాథం. మా కాలేజిలో ఫైనల్ బి. ఏ. చదివే ఆ యువకుడు మా ఇంటికెదురుగా ఉండేవాడు. రోజూ నేను అతణ్ణి చూచేదాన్నికానీ అతను చాలా గొప్పగా ప్రవర్తించేవాడు. నన్ను చూచీ చూడనట్టు వెళ్ళేవాడు. తరచు ఆదివారాల రోజుల్లో మా నాన్నగారితో పిచ్చాపాటి మాటాడి వెళ్ళేవాడు: అతనిమీద మా నాన్నగారికెంతటి సదభిప్రాయముండేదో, నాకు అంతటి గౌరవభావం ఏర్పడిపోయింది. పోతే ఈ సపర్యల సమయంలో మా పరిచయం మధ్యనున్న అడ్డుగోడలు కాస్త విరిగి, మా ఇరువురి మధ్యనున్న స్నేహలత చిగురించింది.

నింగినుండి చుక్కలు ఎప్పుడు ఏ క్షణాన రాలిపోతాయో ఎవరికీ తెలియదు. ఒక చెట్టున పండిన కాయల్లో ఎప్పుడు ఏది రాలిపోతుందో కూడ విదితంకాని విషయం. ఐతే ఆసమయంమాత్రం రావాలి. ఒకనాటి ఉదయవేళ ఇంకా విశాల విశ్వంమీదికి దినకరున శ్వేత కిరణకాంతి ప్రసారం కాకముందే, మా నాన్నగారికి అంతిమ సమయం ఆసన్నమైంది. పక్షులు ఆహారానికని తమ తమ గూళ్ళు వదలి కోలాహలంతో బయలుదేరే సమయంలో 'హేమా' అని ఒక్కమారు గట్టిగా అరచి, అన్ని అనుబంధాలను తెంచుకొని, నన్ను ఈ భూమిమీద ఏకాకిని చేసి తన ప్రాణపక్షిని వదలేశాడు. మా నాన్నగారి అస్తమయం నా హృదయాంతరాళంలో ఒక గాలివానను లేపింది. ఈసమయంలో నన్ను ఓదారుస్తూ జగన్నాథంగారు రోజూ మా ఇంట్లోనే ఎక్కువకాలం గడిపేవారు. దుఃఖాన్ని మరపించి, నన్ను సంతోషపెట్టాలనే తాపత్రయంకొద్దీ వారు నన్ను రోజూ షికారుకు తీసికెళ్ళేవారు. కొద్దిరోజుల్లోనే మా నాన్నగారి విషయం చాలవరకు మరువగలిగాను. జగన్నాథంగారు నామీద చూపే అనురాగానికి ఒక్కోమారు తన్మయత్వం చెందేదాన్ని. వారు వల్లించే మధుర వచనాలు నా హృదయ విపంచిని మీటి అవ్యక్తానుభూతిని కలుగచేసే ప్రణయ గీతికలను వినిపించేవి. గాఢానురాగంతో మా హృదయాలు పెనవేసుకోటానికి ఎంతోకాలం పట్టలేదు. మా ప్రణయం పరాకాష్ఠ నందుకోటంలో ఒక రోజున అతని చేతుల్లో నా కన్యాత్వాన్ని కోల్పోయాను.

(సశేషం)

(14వ పేజీ తరువాయి)

చూడడం మొదలుపెట్టాడు, తననింకా గుర్తుపట్టలేదు.

'ఒరేయి! చంద్రశేఖరం! ఇంకా గుర్తుపట్టలేదుటరా! నన్ను' అని తన కళ్ళద్దాలు తీశాడు.

చంద్రశేఖరం తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. ఆశ్చర్యపోయాడు. ఎవరో కాదు!! తన చిన్ననాటి ప్రియమైన స్నేహితుడు!!! రమణ!!!

'ఒరేయ్ నీవా! కొంప ముంచేశావురా!!' అని ఆనందంగా ఇద్దరూ బిగ్గరగా కౌగిలించుకున్నారు.

మునుపటి భయం, దిగులు అన్నీ పోయాయ్ త్రుటిలో చంద్రశేఖరానికి.

ఇలా జరుగుతుందని చంద్రశేఖరం కలలో కూడ అనుకోలేదు!!!

Edited and Published by A. N. Raghavachar, No, 32, Krishnappa Naick Tank St., Madras-1
Printed by V, Kuppuswamy Chetty, Bharathamatha Press, No, 39, Anderson St., Madras-1